

ఉదయం

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

విజయవాడ
సంచిక
31—3—1977
THEANDHRAPATRIKA
Regd. H / VJ No. 49

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 65
సంచిక : 351
పుటలు : 8
వెల : 30 పైసలు

పెండ్లి పట్టు చీరెలకు
ప్రసిద్ధిపొందిన రంగు, డిజైన్, అల్లికలు, అత్యధికం, నాణ్యతలు, కొత్తగా వచ్చిన ఎన్నో గ్యారంటీ రంగులు మరియు చీరెలు మా వద్ద లభించును. స్టాకులో తక్కువ మరియు పేరుగాంచిన మా చీరెలు త్వరగా అమ్ముడవుతాయి. దూరప్రాంత పట్టు చీరెలు కొనుగోలు చేయువారు మా వద్ద కలవు. ఇక్కడ నివసిస్తున్నవారు మరియు దూరప్రాంతవారు సంప్రదించండి
అమ్మి డిపార్టుమెంటు స్టోర్, నం.75093
సికింద్రాబాద్, మహబూబ్‌నగర్, విజయవాడ—2.

ఈ ఏడు జాతీయాదాయం 2 శాతం మాత్రమే పెరుగుదల: ఆర్థిక మంత్రి పటేల్ ప్రకటన

ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా లేదని వివరణ

న్యూఢిల్లీ, మార్చి 30 : ఈ సంవత్సరం జాతీయాదాయం 2 శాతం మాత్రమే పెరుగుదలని భావిస్తున్నట్లు ఆర్థిక మంత్రి శ్రీపటేల్, ఎం. పటేల్ నేడు లోక్‌సభలో పేర్కొన్నారు.

తాత్కాలిక బడ్జెటుపై చర్చకు ఆర్థిక మంత్రి సమాధానం ఇస్తూ, కొత్త ప్రభుత్వానికి సంక్రమించిన ఆర్థిక స్థితి పటిష్టంగా లేదని మాజీ ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం చెప్పిన మాటను పూర్తిగా నిరాకరించారు.

భారత ఆర్థిక వ్యవస్థ ఆర్థిక స్థితి 'అనుకూలానికినుజువుగాఉండటానికి చాలాదూరంలో ఉన్నది' అని ఆయన పేర్కొన్నారు.

వ్యవసాయ పారిశ్రామిక ఉత్పత్తులంగాల్లో తగినంతగా లేని పెరుగుదల, పరిశ్రమలలో మందకొడితనం, పారిశ్రామిక మాంద్యం పెరిగిపోవటం, నిరుద్యోగం వృద్ధి చెందటం అనే సమస్యలు ఆర్థిక వ్యవస్థకు ఎదురై ఉన్నవి అని శ్రీ పటేల్ అన్నారు.

77 మేలో తాము సమర్పించదలచిన బడ్జెట్‌లో లోగ సమస్యలపరిష్కారానికి నూతన ప్రభుత్వం ఆలోచనా సరళిని చూపాయగాతెలియచేయగలమని, సభవారికి శ్రీ పటేల్ హామీ ఇచ్చారు.

మంత్రి సమాధానం ఇచ్చిన మీదట సభ వారు వోట్‌లన్ అకౌంట్‌ను ఆమోదించారు.

1975—76 లో జాతీయ ఆదాయం 8.5 శాతం పెంగినదని, శ్రీ సుబ్రహ్మణ్యం ప్రస్తావించిన సందర్భంలో 1974—75లో 0.2 శాతం జారీకు ఆదాయం పెరుగుదల మాట చెప్పటం మరచిపోయారనీ, 1975—76లో పెరుగుదలకు ఎక్కువగా 'అనుకూలమైన వాతావరణ పరిస్థితులు' కారణమనీ, శ్రీ పటేల్ వివరించారు.

ఈ సంవత్సరం వ్యవసాయ ఉత్పత్తి బాగా తగ్గిపోగలదని భావించబడుతున్నదని శ్రీ పటేల్ సభవారిని హెచ్చరించారు. ముతక ధాన్యాలూ, పప్పుధాన్యాలూ, నువ్వులు గింజలు ఉత్పత్తి కొరతగా [illegible] ఉన్నవి. పెరుగుదలకు బాగాలుపరిశ్రమ ఉత్పత్తి వంటివన్నవి పుష్కలమయినంగాను ఇదివరకటి ప్రభుత్వం తప్పుధరలవిధానాన్ని తప్పు సేకరణ విధానాలన్నీ అనుసరించటం వలన, కడచిన రెండు సంవత్సరాలలో ఉత్పత్తి హెచ్చుగా నమోదుకావటానికి దారితీసిందని శ్రీ పటేల్ తెలియచేశారు.

కడచిన నాలు అయిదు సంవత్సరాలలో, తరువాతి ఆదాయం పెరుగుదల ఏమీ లేదన్నదే విషయం చాలా నిరుత్సాహకరం. ఇది గమనించటానికి, సంతోషించటానికి తగిన రీతిలో ఏదీ లేదు. మాత్రంకాదు అని కాంగ్రెసు సభ్యులు నుడివారు. ఆయన సేర్కొన్నారు.

దాదాపు 25 సంవత్సరాల ప్రణాళిక పద్ధతి అనుసరించిన తరువాత దీర్ఘకాలికమైన జాతీయ ఆదాయం పెరుగుదల ఏడాదికి 3.5 శాతం మించలేదనే విషయం పూర్వపు ప్రభుత్వం ఎంచుకొన్న ప్రణాళికా ప్రాధాన్యతలు నష్టతుకు, ఆ ప్రభుత్వం అనుసరించిన పద్ధతుల ప్రయోజనానికీ, మంచి నిదర్శనం అని శ్రీ పటేల్ వ్యంగ్యంగా అన్నారు.

ఇదివరకటి ప్రభుత్వం తయారు చేసిన అయిదవ పంచవర్ష ప్రణాళిక కూడా, దేశంలోని సుమారు 38 శాతం జిల్లాలలో 1962—63నుంచి 1972—73మధ్యదశాబ్దంలో పెరుగుదలరేటు, అసలు శూన్యం అవటమోలేక ఏడాదికి 1 శాతం కంటె చుక్కువగా ఉన్నట్లు తెల్పుతున్నదని ఆయన వివరించారు.

దేవరకం స్థాయికి కూడా తక్కువస్థితిలో నున్న ప్రజల సంఖ్య సహించరాని మేరకు పెరిగింది. ఇదివరకు ఎన్నడూ లేనంత తీవ్రంగా నిరుద్యోగసమస్య తయారైంది ఈ సమస్యకు, కిందటి సంవత్సరం అన్నటి ప్రభుత్వం ఆమోదించిన అయిదవ ప్రణాళికల ఎట్టి స్పష్టమైన పరిష్కారం సూచించబడక పోవటం శోచనీయం అని శ్రీ పటేల్ విమర్శించారు.

వ్యవసాయానికి ప్రాధాన్యం ఇచ్చామని కాంగ్రెసువారు పలికిన ప్రగల్భాలను శ్రీ పటేల్ సవాలు చేశారు. ఆ ప్రభుత్వం అనుసరించిన విధానాలు యీ అభిప్రాయాన్ని కల్గించ జాలవు అని ఆయన ఖండితంగా చెప్పారు.

నిటిపారుదలకు పనుల కేటాయింపులో అర్థికమైన అన్యాయం జరిగింది అని ఎంత ప్రయత్నం, ప్రయోజనకరంగా వినియోగించటం వీలయిందో అంతా సమకూర్చబడింది అని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు. అట్లాఅయితే మూడు ప్రభుత్వం అధికారంలోకి వచ్చేటప్పటికీ—కాంగ్రెసు ప్రభుత్వం ద్వారా సంక్రమించిన పరిపాలనా నిర్వహణ సామర్థ్యం ఎటువంటిదో యీ విషయమే బట్టబయలు చేస్తుంది అని శ్రీ పటేల్ విమర్శించారు.

ఇంకా నీటిపారుదల వసతి ఏర్పరచకుండా ఉన్న ప్రాంతాలు 75 శాతం దాకా ఉన్న యీ దేశంలో నీటిపారుదల సౌకర్యం శీఘ్ర విస్తరణకు విస్తృత అవకాశం, ఆధారాలు స్పష్టపడుతుండి తీరతాయి, అయినప్పుడు యీ నీటిపారుదల సౌకర్యాల కల్పనకు సాధకాలనూ స్పష్టమవనీ తగినంత శీఘ్రంగా ఎందుకునినియోగంలోకి తేలేదు, అని శ్రీ పటేల్ ప్రశ్నించారు.

పూర్వపు ప్రభుత్వం దేశంలో నీటివనరులను గరిష్ట ప్రయోజన పరిమితికి వినియోగంలోకి తేవటానికి కావాలని అడ్డు నిలిచిందని శ్రీ పటేల్ ఆరోపించారు. నీటిపారుదల వృద్ధి చేయవలసిన అవసరతలను ఎంతగానో ఉన్నా, అంతర్‌రాష్ట్ర జలాల తగాదాలు కొనసాగించ నిచ్చారు అని ఆయన విమర్శించారు.

నర్మదా ప్రాజెక్టు విషయంలో అందుకు సంబంధించిన మొత్తం నాలుగు రాష్ట్రాలూ, అవి తీర్పునకు కట్టుబడటానికి అంగీకరించటం జరిగినా, మాజీ ప్రధాన మంత్రి స్పష్టమైన వంతా సూచించటంలోముందుకు రావటానికి ఆమె నిరాకరించారు అని శ్రీ పటేల్ విమర్శించారు.

విస్తృతంగా ఉన్న భూగర్భ జలాలమీద అన్నింటగా దేశం తూర్పు ప్రాంతంలో వెలికితీత్తే విషయంలో ఒకసారైన పద్ధతిలో సమగ్రం ఏదీ అనుసరించబడలేదు అని ఆయన అన్నారు.

ఇంకా పారిశ్రామిక రంగంలో మెరుగైన నిర్వహణ జరిగిందని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పిన మాటను శ్రీ పటేల్ ప్రస్తావిస్తూ, 1976—77లో పారిశ్రామిక ఉత్పత్తి 9 శాతం పెరిగి నప్పటికీ కడచిన దశాబ్దంమొత్తం మీద, నాల్గు

మిగతా 6 వ పేజీలో



9 వేలమంది తాత్కాలిక సిబ్బంది ఉద్యోగాలు ఖాయం

— ముఖ్యమంత్రి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 30 : 1976 నవంబర్ నెలాఖరు రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో గల 11,440 మంది తాత్కాలిక ఉద్యోగులలో 9646 మంది ఉద్యోగులు క్రమబద్ధం చేసినట్లు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు బుధవారం ఉదయం శాసనసభలో తెలియజేశారు.

శ్రీ నిత్యంకరరావు వెంకటరత్నం (సి. డి.) అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి జవాబిస్తూ, ఎంపిక చేయబడినవారిలో 1793 మంది [illegible] 3011 మంది [illegible] పేడ్యాల్లో తెగలవారు ఉన్నారని, వెనుకబడిన తెగలకు కూడా న్యాయం జరిగిందని అన్నారు.

1370 మందికి మాత్రం లాభం జరగలేదని, కలెక్టర్లు ఆధ్వర్యంలో ఉన్న ఎంపిక సమితులు ఈ ఎంపికలు చేశాయని ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ ఎ. శ్రీరాములు (సి. డి.) కర్నూలు కలెక్టరు ఎక్కువ అర్హతలు కలవారిని ఎంపిక చేయకుండా తక్కువ అర్హతలు కలవారిని ఎంపిక చేశారని ఆరోపించారు.

లభ్యమైన ఎంపికలో ఒకవేళ పొరపాట్లు జరిగాయని చెబుతూ వాటిపై దర్యాప్తు చేస్తారా అని శ్రీ సిహెచ్. విద్యాసాగర్ (కాం.) ప్రశ్నించారు.

చాలామందికి న్యాయం జరిగింది కాబట్టి అందుకు హర్షించాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

సచివాలయం, డైరెక్టరేట్ కార్యాలయాల్లో పనిచేసే తాత్కాలిక ఉద్యోగులను క్రమబద్ధం చేసేందుకు ఇదివరకే రెండు ప్రత్యేక అర్హత పరీక్షలు నిర్వహించబడినవని, ఇక ఈ పరీక్షలు నిర్వహించేదిలేదని, శ్రీ సి. వి. సుబ్రహ్మణ్యం (కాం.) ప్రశ్నించగా సభాధ్యక్షుడు తీర్మానంపై ఒక ప్రకటన చేస్తూ ముఖ్యమంత్రి వివరించారు.

రాజకీయకారణాలపై ఉద్యోగాలు కోల్పోయిన సిబ్బంది: కేంద్రం చే పునఃపరిశీలన

న్యూఢిల్లీ, మార్చి 30: గత రెండేళ్లలో రాజకీయ కారణాలపై నిర్బంధ పదవీవిరమణ ముందే రిటైర్ కాబడిన, లేదా ఉద్యోగం నుంచి తొలగింపబడిన ప్రభుత్వ ఉద్యోగుల విషయాన్ని పునఃపరిశీలించాలని కేంద్ర ప్రభుత్వం తలపెట్టింది.

ఈ విషయాన్ని దేశీయాంగశాఖా మంత్రి శ్రీ చరణ్‌సింగ్ నేటి రాత్రి ఢిల్లీ నారాయణ్ ఇంటర్వ్యూలో ప్రకటించారు.

రాజకీయ కారణాలపై శిక్షలుపొందిన వారి విషయాన్ని పరిశీలించాలని ప్రభుత్వ అభిప్రాయమని ఆయన చెప్పారు.

ప్రభుత్వోద్యోగులు కట్టుబడి ఉండాలా వద్దా అన్న ప్రశ్నకు ఆయన జవాబిస్తూ ఉద్యోగి రాజ్యాంగానికి , చారికి కట్టుబడి ఉండాలే గాని ఏ రాజకీయ పార్టీకీ కాదన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులు చాలా కాలంపాటు తాత్కాలిక పద్ధతులలో ఉండకూడదనీ, వారిని భాయం చేయరాదని అన్నారు.

—:o:—

రాజ్యసభ ఉపాధ్యక్షుడుగా శ్రీ మీర్దా ఏకగ్రీవ ఎన్నిక

న్యూఢిల్లీ , మార్చి 30 : శ్రీ రాజ్ నివాస్ మీర్దా (కాంగ్రెసు) రాజ్యసభ ఉపాధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

శ్రీ మీర్దా ఇంతకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో సహాయ మంత్రిగా పని చేశారు. ఉపాధ్యక్ష పదవికి అయన పేరును కేడియా సహకార శాఖ మంత్రి శ్రీ ఎస్. కె. అద్వాని ప్రతిపాదించగా, లోక్‌దళ్ వ్యవహారాల శాఖ మాజీ సహాయ మంత్రి శ్రీ దాదీచందూరా (కాంగ్రెసు) బలపరచారు.

శ్రీ మీర్దా పేరును చౌధరి రణజిత్ సింగ్, శ్రీ వి. బి. రాజ్ మాదా ప్రతిపాదించారు.

అధ్యక్ష స్థానంలో ఉన్న శ్రీ బనారసీ దాస్, శ్రీ మీర్దాను అభినందిస్తూ, కొత్తగా ఎన్నికైన ఉపాధ్యక్షుని సమస్యలు, సమస్యలకి అంటగట్ట సభలోనే ఎంతో స్నేహపూర్వక వాతావరణం ఉండగలదని ఆశిస్తున్నానన్నారు.

రాజస్థాన్ శాసనసభ సభ్యులుగా దాదాపు పదిసంవత్సరాలు, కేంద్రంలో మంత్రిగా బాధ్యతలు పనిచేసిన శ్రీ మీర్దా శాసనసభ నిర్వహణలోనూ పరిపాలనలోనూ కూడా మంచి అనుభవం గడించినవాడని అయన అన్నారు.

శ్రీ మీర్దా ఉపాధ్యక్షునిగా ఎన్నికైనట్లు శ్రీ దాస్ ఆంతరాయంగా ప్రకటించగానే సభలో అన్ని పక్షాలవారు పెద్దపెట్టున హర్షధ్వానాలు చేశారు.

సభలో అన్ని పక్షాలవారు అందజేసిన అభినందనలకు శ్రీ మీర్దా ప్రత్యుత్తరమిస్తూ, "ఈ సభ నేనూ" తాను పూర్తిగా అంతం కాగలనని, గౌరవనీయులైన ప్రతిపక్ష ఉపాధ్యక్షులు సంపూర్ణ సహకారం అందించగలరని నేను ఆశిస్తున్నాను అని పేర్కొన్నారు.

గౌరవనీయులైన సభ్యులు పొగడ్తలు కాపాడడానికి నేను ప్రయత్నించగలనని ఉపాధ్యక్షుని పదవిగల సభ్యుడు హుందతనాన్ని కాపాడుకుంటేనే సభలో సజావుగా కార్యక్రమాలు నడుపగలరని ఆశిస్తున్నాను అన్నారు.

రాజస్థాన్ శాసనసభ సభ్యులుగా శ్రీ మీర్దా పని చేసిన తీరును శ్రీ అద్వాని ప్రశంసించి, సభాపతి లేదా అధ్యక్షుని ఆధారం చేసుకునే పార్లమెంటరీ వ్యవస్థ యావత్తు పని చేస్తుందన్నారు.

కాంగ్రెసుపార్టీ తరఫున శ్రీ పీ. వీ. రాజమన్నార్ శ్రీ మీర్దాను అభినందించారు.

శ్రీ భూపేష్‌గుప్తా (సి. పి. ఐ.) మాట్లాడుతూ అధ్యక్షుడు అవుతుందని కూడా శ్రీ మీర్దా అన్నారు. తమ యందు విశ్వాసం ఉంచి సభ్యులకు అభినందనలు తెలిపారు.

సభానాయకుడు సమాచార శాఖ మంత్రి శ్రీ ఎస్. కె. అద్వాని, జనతాపార్టీ తరఫున, ప్రజాస్వామ్య కాంగ్రెసు తరఫున శ్రీ పిల్లారు అభినందిస్తూ, సభకు సభ్యత్వం తమ పదవికి న్యాయం చేకూర్చాలనన్న ఆకాంక్ష వ్యక్తం చేశారు.

రాజస్థాన్ శాసన సభ సభ్యులుగా శ్రీ మీర్దా పని చేసిన తీరును శ్రీ అద్వాని ప్రశంసించి, సభాపతి లేదా అధ్యక్షుని ఆధారం చేసుకునే పార్లమెంటరీ వ్యవస్థ యావత్తు పని చేస్తుందన్నారు.

కాంగ్రెసుపార్టీ తరఫున శ్రీ పీ. వీ. రాజమన్నార్ శ్రీ మీర్దాను అభినందించారు.

శ్రీ భూపేష్‌గుప్తా (సి. పి. ఐ.) మాట్లాడుతూ

(మిగతా 6 వ పేజీలో)

మే 1న జనతాపార్టీ అవతరణ

న్యూఢిల్లీ, మార్చి 30 : సంస్థాకాంగ్రెస్, లోక్‌దళ్, జనసంఘం, సోషలిస్టు పార్టీలలో ఏర్పాటయిన జనతాపార్టీ మేడిటుట లేదీన లాంఛనప్రాయంగా ఏర్పాటవుతోంది. ఆ రోజున పార్టీ జాతీయనాయకత్వం ఎన్నిక జరుగుతుంది.

స్థానిక సభల సమావేశంలో యీ సంగతు నిర్ణయం చేశారు. ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ అధ్యక్షత వహించారు.

ఆ వారిని పార్టీలన్నింటి నవీనకార్యక్రమం పూర్తి అవుతుందని ప్రధాన కార్యదర్శి శ్రీ సుబ్రహ్మణ్యస్వామి చెప్పారు.

రైల్వేబోర్డు పునర్ వ్యవస్థీకరణ సమస్య పరిశీలన: మంత్రి శ్రీ దండావతే

న్యూఢిల్లీ, మార్చి 30: పరిపాలనా సంస్కరణల సంఘం సిఫారసులు— గ్రేడ్ యూనియనులు తదితరుల సహకారం ప్రకటనదికగా రైల్వే బోర్డును పునర్వ్యవస్థీకరణ చేసే అవకాశాన్ని పరిశీలిస్తామని రైల్వే శాఖామంత్రి శ్రీ మధుదండవతే చేసిన రాజ్యసభలో సూచనం చేశారు.

రైల్వేబోర్డు పని విధులలో కొన్ని లోపాలు ఉన్నట్లు అవి భావిస్తున్నామని రైల్వే బడ్జెట్ పై చర్చకు సమాధానం చెప్పుతూ అయన అన్నారు. రైల్వే మంత్రి పరిధిలో రైలుమార్గాల్లో లోపాన్ని రైల్వే బోర్డు పెన్నన ఉద్యమం జరుగుతున్నదన్నారు.

రైల్వేబోర్డు కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వశాఖా ఒక విభాగ చేసిన తొలి భాధ్యత రైల్వే మంత్రిదేనని అయన బుధ వారోశారు.

రైల్వే పని వారిని పరిశ్రమల కార్మికులుగా పరిగణించి వారికి బోనస్ యివ్వాలన్న ప్రతిపక్షాల వారి కోర్కెలపై ప్రస్తావిస్తూ కార్మికులను అర్థిస్తూ వారిలోనే ఎంతోమంది సూచనలు చేసారని అయన అన్నారు.

రాజకీయమైన మార్పు రావాలని అయన అన్నారు. ఈ లోపు బోనస్ యివ్వాలని అంటున్నవారు రైల్వే పని వారి జీతాలు సమస్యలు ఎంతగా బోనస్ యివ్వాలని చెప్పినప్పుడు బోనస్ యివ్వకపోతే పనివారు కాని మొత్తం బోనస్ విధానాన్ని తాము కూలు చేశారని అన్నారు.

ఇప్పుడు రైల్వే పని వారికి మాత్రమే బోనస్ యివ్వడం సమస్య కాదు. యావత్తు జీతం విషయం పరిశీలించవలసి ఉన్నదన్నారు. ఈ సమస్య తోతుపోతులను మారాలన్నారు.

కొత్త రైల్వే లైనుల నిర్మాణం విషయం ప్రస్తావిస్తూ, సర్వే పూర్తి అయిన తర్వాత నిర్మాణ కార్యక్రమం వెంటనే చేపట్టడం జరుగుతుందన్నారు.

రైల్వేలలో ఆటోమేషన్ నిర్మూలించే విషయం ఆలోచనలోనే పరిశీలిస్తామన్నారు.

తమ తమ సంఘాల ద్వారా రైల్వే పని వారు తమ సాధకబాధకాలను చెప్పవచ్చునన్నారు.

రైల్వే పనివారు ప్రభుత్వంతో సహకరించాలని కోరారు.

సహకార్షా లెజిస్లేచర్ పార్టీ నాయకత్వం మార్పిడి సమస్య

బొంబాయి, మార్చి 30: రాష్ట్రంలో కాంగ్రెసు అధ్యక్షులో కీర్తి పాలనత్వం విషయమై రేపు ఎనిమిది మంది మంత్రి శాసనసభ్యులు, శాసనమండలిసభ్యులు తమ అభిప్రాయాలు నివేదిస్తారు, సమస్యగా కీలకంగా పరిణమించిన సమస్యకు పరిష్కారం కనుక్కోవటం వలన ఎ.ఐ.సి.సి.యిందుకు కార్యదర్శి శ్రీ పాయ్యస్వామి ఢిల్లీలో నిర్వహించనున్నారు.

నాయకత్వం మార్పు సమస్య పై వాస్తవ విషయాలు తెలుసుకోవటానికి శ్రీ శాస్త్రి యిక్కడకు వచ్చారు. ఈ రాత్రి ఎలాగు పూర్తి విషయం ఎవరికి రాగలదని, మీరు సభ్యులందరూ కలుసుకోవచ్చునని అయన అన్నారు.

శ్రీ శాస్త్రి తన పనిచేసేందు అందజేస్తారు.

వాణిజ్య శాఖలో ఉన్నత స్థాయిలో మార్పులు

న్యూఢిల్లీ, మార్చి 30 : వాణిజ్య శాఖలోను దీనికి సంబంధించిన సంస్థలలోను ఉన్నత స్థాయిలో మార్పులు ప్రారంభమయ్యాయి.

వాణిజ్యశాఖలో సీనియర్ జాయింట్ సెక్రటరీ శ్రీ సి. ఎస్. కపూర్‌ను బదిలీలు, రోజుల వాణిజ్య సంస్థ (ఎం. ఎం. టి. సి) అధ్యక్షుడు శ్రీ సి. ఆర్. దాస్‌మున్షీలను సెలవుపై వెళ్లవలసి వచ్చిన కోరారు. వీరిస్థానే కొత్తవారిని తర్వాత నియమిస్తారనిఅధికార పూర్వకంగాతెలుస్తోంది.

పత్రికా ఉద్యోగులకు తాత్కాలిక సహాయం కేంద్రం ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి30 : వార్తాపత్రికలలో పనిచేసే జర్నలిస్టులకూ, నాన్—జర్నలిస్టులకూ తాత్కాలిక సహాయం— ఇంటెరిమ్‌రిలీఫ్— అందించటానికి, కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలుస్తోంది.

అయితే యీ సహాయం గడిచిపోయినకాలం సూచించి వర్తించటం జరుగదనీ, ప్రభుత్వం తన నిర్ణయం ప్రకటించేటప్పుడు [illegible] అమలులోకి వస్తుందనీ కూడా తెలియవచ్చింది.

పై రెండురకాల ఉద్యోగులకూ సంబంధించిన వేజిబోర్డులు (వేతన సంఘాలు) యీ తాత్కాలిక సహాయాన్ని సిఫార్సుచేసే ఉన్నవి. ఈ రెండు వేజిబోర్డులకూ చెయిర్మన్‌గాను, సీనియర్ కోర్టు రిటైర్డు న్యాయమూర్తి శ్రీ పిలోకేర్ ఉన్నారు.

పై ఉద్యోగులకు సంబంధించి ఏర్పాటు చేయదగిన వేతన వ్యవస్థపై భారం నివేదిక తయారుచేసే అంటజేసేలోగా తేజిబోర్డులు యీ తాత్కాలిక సహాయాన్ని సిఫార్సుచేశాయి.

తాత్కాలిక సహాయానికి సంబంధించిన నిర్ణయాన్ని అన్నివిషయాలలో త్వరలోనే అధికారయుతంగా ప్రకటించ గలరని తెలుస్తోంది.

విజయవాడలో గాలి దుమారం

విజయవాడ,మార్చి 30: నేటిసాయంత్రం యిక్కడ పెద్ద గాలిదుమారం వచ్చింది. సరిగా అదే సమయంలో పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది.

శ్రీరామ నవమి ఉత్సవాల సందర్భంగా గవర్నర్‌పేట ఓపెనింగ్‌గ్రౌండ్‌లో జరిగిన ఎనిమిది కొంత భాగం గాలికి బూరి నేలకు ఒరిగింది. ఆ సమయంలో విద్యుత్ సరఫరా నిలిచేసి. గాలి సమారంభం ప్రారంభంకాగానే రోడ్డు పై ఉన్న వారు ప్రక్క దుకాణాల లోకి చేరారు.

అయితే కూలిన పందిరి కింద కొద్దిగా మంది ఉన్నట్లు తెలుస్తున్నది. అంటే కొట్టులో ఉన్నవారు తరిలకుండా వెంటనే పందిరి అకస్మాత్తు లాగడమే ప్రజల ఉన్న వారికి ఎట్టి అపాయం కలుగకుండా చేశారని తెలుస్తున్నది.

కూలిపోయిన పందిరిని పూర్తిగా తొలగించే పనిలో ఉన్నారు. పందిరికి ఏర్పాటుచేసిన విద్యుత్ బల్బులు పగిలి పోయినాయి.

కొన్ని చోట్ల ప్రమాదాన్ని నివారించే దృష్టితో పందిరి కొంత భాగం కూలి పోయింది.

త్రిపురలో కాంగ్రెస్ మంత్రి మండలి రాజీనామా

శాసనసభ రద్దుకు ముఖ్యమంత్రి సిఫార్సు

అగర్తలా, మార్చి 30 : శ్రీ సుఖమయ్ సేన్ గుప్తా నాయకత్వాన నడిచిన్న త్రిపురా మంత్రి మండలి నేడు రాజీనామా చేసింది.

శాసనసభను రద్దు చేయవలసిందిగా [illegible] గవర్నర్‌కు సలహా ఇచ్చారు.

మంత్రివర్గం రాజీనామాను గవర్నర్ శ్రీ ఏత్.పీసింగ్ ఆమోదించి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగేవరకు పదవిలో కొనసాగవలసినదిగా శ్రీ సేన్ గుప్తాను గవర్నర్ కోరినట్లు ఇక్కడి రాజభవన్ వర్గాలద్వారా తెలిసింది. గవర్నర్ ప్రస్తుతం షిల్లాంగ్‌లో ఉన్నారు. అయన నేడు ఉదయం ఇక్కడికి వస్తున్నారు.

60 మంది సభ్యులున్న త్రిపుర శాసన సభలో సి. పి. ఎం. కు చెందిన సభ్యులు ఇండిపెండెంట్లు సహా 31 మంది ప్రతిపక్ష సభ్యులు, శ్రీ సేన్ గుప్తా మంత్రివర్గంపట్ల అంతకుముందునుండి వ్యక్తం అసంతృప్తి ప్రదర్శించారు.

14 మంది కాంగ్రెసు ఎం. ఎల్. ఎ.లు కాంగ్రెస్‌పార్టీ నుండి రాజీనామాచేసి, ప్రజాస్వామ్య కాంగ్రెసులోచేరినట్లు, ప్రజాస్వామ్య కాంగ్రెసు నాయకుడు శ్రీ బ్రజపుల్లదత్ నేడు శాసన సభలో చెప్పారు.

ఈ సభ్యులజాబితాను శ్రీ దాస్ సభవారికి అందజేస్తూ, వారికి [illegible] స్థానాలు కేటాయించబడినవి [illegible] తెలిపారు.

త్రిపుర శాసన సభలో 40 కాంగ్రెసు సభ్యులు ఉండేవారు.

ఏ. ఐ. సి. సి. కి సంజయ్‌గాంధీ రాజీనామా

న్యూఢిల్లీ, మార్చి 30: అఖిలభారత కాంగ్రెస్ సంఘం నుండి శ్రీ సంజయ్‌గాంధీ రాజీనామా ఇచ్చారు.

ఈ రాజీనామాను కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి. కె. బారువా ఆమోదించారు.

ఎమర్జన్సీ దయ్యం !

న్యూఢిల్లీ, మార్చి 30: పార్లమెంటు భవనంలో లోపలి ఎమర్జన్సీ దయ్యం తరిమివేయబడుతుంది

లోక్‌సభ సభాపతి శ్రీ నీలం సంజీవ రెడ్డి అత్యవసర పరిస్థితి కాలంలో మూసివేయబడిన గేట్లను తెరిపిస్తామని హామీ ఇచ్చారు. ఎమర్జన్సీ దెయ్యం ఇంకా తొలగిపోలేదని, సభా భవనంలోని అని గేట్లను తెరిపించి, ప్రేక్షకులు సాధారణ పద్ధతులలోనికి లోపలికి వచ్చేటట్లు చేయటం అని పార్టీ సభ్యులకు సభాపతి దృష్టికి తీసుకొని వచ్చినప్పుడు సభాపతి పై విధంగా హామీ ఇచ్చారు. అయితే ఒకటి రెండు గేట్లను మాత్రం మూసి వుంచవలసి ఉంటుందని జోడించినట్లయితే ప్రయాణికుల దగ్గర లంచాలకోసం యాగేవారు రాకపోకలు సులభతరం ఉద్యోగం జరుగుతుందని శ్రీ రెడ్డి చెప్పారు.

రాష్ట్రంలో నాయకత్వం మార్పుకై ప్రయత్నాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, మార్చి 30: రాష్ట్రంలో నాయకత్వం మార్పును గురించి కాంగ్రెస్ అధిష్ఠానవర్గంపై ఒత్తిడి తేవటానికి సుమారు 70 మంది ప్రముఖులు ఏప్రిల్ 5 వ తేదీ తర్వాత ఢిల్లీ వెళ్లడానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. వీరిలో కొందరు మంత్రులు, తాజా సభ్యులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది.

ఎమర్జన్సీ దయ్యం !

న్యూఢిల్లీ, మార్చి 30: పార్లమెంటు భవనంలో లోపలి ఎమర్జన్సీ దయ్యం తరిమివేయబడుతుంది

లోక్‌సభ సభాపతి శ్రీ నీలం సంజీవ రెడ్డి అత్యవసర పరిస్థితి కాలంలో మూసివేయబడిన గేట్లను తెరిపిస్తామని హామీ ఇచ్చారు. ఎమర్జన్సీ దెయ్యం ఇంకా తొలగిపోలేదని, సభా భవనంలోని అని గేట్లను తెరిపించి, ప్రేక్షకులు సాధారణ పద్ధతులలోనికి లోపలికి వచ్చేటట్లు చేయటం అని పార్టీ సభ్యులకు సభాపతి దృష్టికి తీసుకొని వచ్చినప్పుడు సభాపతి పై విధంగా హామీ ఇచ్చారు. అయితే ఒకటి రెండు గేట్లను మాత్రం మూసి వుంచవలసి ఉంటుందని జోడించినట్లయితే ప్రయాణికుల దగ్గర లంచాలకోసం యాగేవారు రాకపోకలు సులభతరం ఉద్యోగం జరుగుతుందని శ్రీ రెడ్డి చెప్పారు.



గంటల పంచాంగం

శ్రీ సింగిరి నామ సం. చైత్ర శు. పాడ్యమి: 1977వ సం. మార్చి 31 గురువారము: సూ. దినము: సా. 5.54, ఆత్రేష: రా. 7.27, మధ్యం: ఉ. 8.08 మొదలు 9.45 వరకు.

1977వ సం. ఏప్రిల్ 1 శుక్రవారం: సూర్యో: సా. 4.44, మఘ: సా. 6.56, మధ్యం: ఉ. 7.11 మొదలు 8.45 వరకు, రా. 2.38 మొదలు 4.04 వరకు.

కీ॥శే॥ కంభంపాటి సత్యనారాయణ
సంపాదకుడు
(1938—1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యాత్రియము తన మనంబునకగు దా
రొరులకు నవి సేయుటకి
నరాయణము పరమధర్మవిధులకు కెల్లన్
(మహాభారతము)

శ్రీ సింగర నామ సం. చైత్ర శు. పాడ్యమి: గురువారం

కేంద్ర బడ్జెట్

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ హెచ్. ఎం. పటేల్ మొన్న లోక్‌సభలో ప్రతిపాదించిన 77-78 బడ్జెట్ అందనాలు నెనుకటి ప్రభుత్వం రూపొందించిన వార్షిక బడ్జెట్ అందనాలే గనుక ప్రస్తుత జనతా ప్రభుత్వ విధానాలు వీటిల్లో ప్రతిబింబించకపోవడంలో ఆశ్చర్యం లేదు. ఆర్థిక మంత్రి శ్రీ పటేల్ ఈ విషయాన్ని అంగీకరిస్తూ తమ ప్రభుత్వం విధానాలు, కార్యక్రమాలకు అనుగుణంగా ఉండే [illegible] సమకూర్చుకోవడానికి మరి కొంత సమయం పట్టగలదని చెప్పారు. ఇప్పుడు ఐదవ ప్రణాళికను పునస్సమీక్షించడం జరుగుతోందని మే నెల రోజుగా ఈ సమీక్ష పూర్తి అయి, తమ ప్రభుత్వం ఆలోచనలు ప్రాధాన్యతలు ప్రతిబింబించే విధంగా బడ్జెట్ అంచనాలను సవరించడం జరుగుతుందని కూడా ఆయన వివరించారు. అంటే ద్రవ్య, ఆర్థిక సమస్యలు సంబంధించి ప్రభుత్వ వైఖరి ఏమిటో మరో బడారు వారాల వరకు స్పష్టంగా తెలిసే అవకాశాలు.

అయినా ఇప్పుడు రూపొందించిన ఆర్థిక బడ్జెట్‌ను ప్రతిపాదిస్తూ శ్రీ పటేల్ చేసిన ప్రసంగాన్నిబట్టి ప్రభుత్వం అనుసరించదలచిన విధానం గురించి కొంతమటుకు చూచాయగా తెలుసుకోవచ్చు. ఈ వార్షిక బడ్జెట్‌లో కనిపించిన ప్రజలు ఆశ్చర్యతలో నిరీక్షించడం సహజం.

ఎలా భర్తీ చేయదలచిందీ ఆయన సూచించకపోవడం, తరుగు రాజస్వ విధానాన్ని చేపట్టబోమని ఆయన తెలియచేశారు. అసలు బడ్జెట్ లోటులను భర్తీ చేయడానికి ఈ తరుగు రాజస్వ విధానం తగదని, అందుకు తాను సుముఖుడను కానని కూడా స్పష్టం చేశారు. దీనికి లోడు ఆర్థిక పరిస్థితిపై ఒత్తిడులకు దారితీసే ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించాలన్నది కూడా తమ దృఢ సంకల్పమని ఆయన విశదంచేశారు. దేశంలో ద్రవ్యోల్బణం అధికమవడానికి, ధరలు విపరీతంగా పెరగడానికి తరుగు రాజస్వ విధానం, ప్రభుత్వ దుబారా వ్యయం కారణమన్న సంగతి తెలిసినదే. వెనుకటి కాంగ్రెస్ ప్రభుత్వం ద్రవ్యోల్బణాన్ని అదుపు చెయ్యడానికి కొంత ప్రయత్నించినా, ఆ ప్రయత్నం ఫలించలేదు. ఇప్పుడు కొత్త ప్రభుత్వం ఈ పరిస్థితిని ముఖ్యంగా ధరల పెరుగుదల కారణాలను దృష్టిలో పెట్టుకుని, తరుగు రాజస్వ పద్ధతులకు స్వస్తి చెప్పి, తద్వారా ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి సంకల్పించడం ముదావహమే. అయితే, ధరల పెరుగుదల అన్నది కేవలం పలామణిలో ఉన్న ద్రవ్య పరిమాణాన్ని బట్టే కాక, సరుకుల ఉత్పత్తిలో ఒడిదుడుకులను బట్టి కూడా ఉంటుంది. ఇక్కడ వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో — ఉత్పత్తిని ఇరోధికంగా పెంపొందించడానికి కొత్త ప్రభుత్వం తలపెట్టే చర్యలేమిటో అయన సూచించలేదు. బహుశః ఐదవ పంచవర్ష ప్రణాళిక పునస్సమీక్షానంతరం గాని ఈ చర్యలేమిటో స్పష్టంగా కావచ్చు.

ఏమైనా కొత్త ప్రభుత్వం అనుసరించదలచిన విధానాలు గతాన్ని పూర్తిగా విస్మరించేవిగా ఉండకపోవచ్చు. [illegible] ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పంచవర్ష ప్రణాళికల ద్వారా ఏదో కొంత అభివృద్ధి సాధించిన మాట ఎవరూ కాదనలేరు. జరిగిన కృషి ఆధారంగా ప్రణాళికల అమలులో ఏవైనా రోటిపాట్లుంటే సవరించుకుంటూ ముందుకు సాగడం ఒక పద్ధతి. ఐదవ ప్రణాళిక సమీక్ష ఉద్దేశ్యం ఇదే అయి ఉండవచ్చు. ఇదివరకు సంగతి ఏమైనా, ఇప్పుడు జరగవలసింది, వ్యవసాయ పారిశ్రామికాది వివిధ రంగాలలో అభివృద్ధి సాధనకు ప్రతిబంధకాలుగా ఉన్న వాటిని తొలగించి సమగ్ర అభివృద్ధికి దారి ఏర్పరచడం, సామాన్య ప్రజల జీవితంలో దుర్భర స్థితిని తొలగించే పనులు చేపట్టడం అవసరం. రానున్న బడ్జెట్‌లో ఇందుకు ఏ మాత్రం అవకాశం ఉంటుందోనని ప్రజలు ఆతృతతో నిరీక్షించడం సహజం.

మద్రాసు మార్కెట్

మద్రాసు, మార్చి 30:

	రు. పై.
వేరుశనగపప్పు 80 కి.	235—00
వేరుశనగగింజలు రెడీ క్వింటా.	750—00
అమ్మకం పప్పులో నిలవ	
వేరుశనగగింజ పిల్లర ఫుల్ కిలో	8—60
కొత్తవి అయితే 15.5 కిలో	
దబ్బా అమ్మకం పప్పులోనిది	145—146
అమ్మకం 16.5 కి. డబ్బా	
అమ్మకం పప్పులో నిలవ	162—165
ఆముదం క్వింటా. మద్రాసు	
గోదావరి పప్పు	620—00
ఆముదం 16.05 డబ్బాలో	105—00
కొత్తవి అయితే 16.6 కిడబ్బా	
అగ్ మార్కు	178—179
పిల్లర ఫుల్ .	డబ్బా 12—00
నువ్వులనూనె 14 కి.	
అగ్ మార్కు	165—167
అమ్మకం పప్పులో నిలవ	
పిల్లర ఫుల్ కిలో	10—50
పసుపు క్వింటా 20 కిలోలు,	
ఎనికెపూర్	115—00
సంచదార క్వింటాలు	392—394
నెలకి కిలో	1350—00
నెలకి 10 గ్రాములు	13—60
స్టాండర్డ్ వెండి కిలో	1290—00
సాండర్డ్ బంగారం 10 గ్రా.	596—00
నగల బంగారము 22 కారెట్	
గ్రాము	56—00

మాడేరి సమస్య

[illegible]

దక్షిణ రాజుపాలెం కొరతలు

[illegible]

చాడేపల్లి సమస్య

[illegible]

బస్సు ఆవరణలో...

[illegible]

వ్యవసాయోత్పత్తుల ధరల స్థిరీకరణ-క్రమబద్ధమైన మార్కెట్లు

మనది వ్యవసాయ దేశం. జనులే అధికసంఖ్యలో ప్రజలు వ్యవసాయంపైన ఆధారపడి జీవిస్తున్నారు. 1977 ఫిబ్రవరినెలలో సెంట్రల్ స్టాటిస్టికల్ ఆర్గనైజేషన్ తయారు చేసిన అంచనాల ప్రకారం 1975—76 సంవత్సరంలో జాతీయాదాయం 8.8 శాతం పెరిగింది. అదే సంవత్సరంలో తలసరి ఆదాయం 6.6 శాతం పెరిగింది. ఈ పెరుగుదలకు ముఖ్య కారణం వ్యవసాయ రంగం సాధించిన అధికోత్పత్తి. అది ఆ సమస్యేకాక్కడ. ఆయినప్పటికీ రైతులకు సంతుష్టి కలిగించే రైతులు ఆదాయంలో పెరుగుదల లేదు. ఈ సమస్యలు వినియోగదారులకు అధిక ధరలు కొనుగోలు చేయవలసి వస్తున్నది. దీనికి ప్రధాన కారణం— మార్కెటింగ్ లోపమే. ఈ సమస్యల ధరల స్థిరీకరణ లోపించడమే. రైతులు ఉత్పత్తి చేసిన సరుకులను మార్కెట్ చేయడం ప్రధాన సమస్యగా వున్నది. వ్యవసాయ సమస్యల మార్కెట్లు లోప భూయిష్టంగా వున్నాయి.

రైతులు తాను పండించిన సరుకులు కొద్ది మొత్తాలుగా వుంటాయి. సరుకు పరంగా వాటిని అమ్మక పోవడం పరవారికి గిట్టుబాటు ధర లభించడం లేదు. అధికసరకాల సమస్యలను న్యాయమైన ధరలు పొందే విధంగా ఆకాలంలో సరుకులు అమ్మడం వల్ల కూడా రైతులు నష్టపోతున్నారు. సరుకులు అమ్మకానికి ఎలా ప్రాంతాలో ఫ్రీ రకాలుగా [illegible] ఆధారంగా లభించకపోవడం వలన కూడా రైతులు తక్కువ ధరలకు అమ్మవలసి వస్తున్నది.

అధికదాన్యపు నిల్వలను అవసరాలకు తప్పించి వ్యవసాయం చేసినట్టయితే, ఒక్కసారి మార్కెట్ సరకులు పెరగ్గా రైతులు లబ్ధిగా ఉన్న సందర్భాలు. అందువలన వ్యవసాయ మార్కెట్ వ్యవస్థను సమర్థంగా పని: పరిచేలా సమర్థవంతమైన యంత్రాంగం ఏర్పరచవలసి వస్తుంది.

వ్యవసాయోత్పత్తుల మార్కెట్లలోని లోపాలను సవరించాలంటే ప్రభుత్వ మైన మార్కెట్లను ఏర్పాటు చేయడం అవసరమవుతుంది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత వ్యవసాయోత్పత్తి రెండింతలు పెరిగినప్పటికీ మార్కెట్ల పరిస్థితులలో మార్పేమీ లేదు. ప్రభుత్వమైన మార్కెట్ సదుపాయం లేనప్పుడు రైతులు చితికిపోయి ఆర్థిక ప్రయోజనం పొందలేరు.

మార్కెట్ సమస్యలలో లోపం వలన అక్కడక్కడా ధరల హెచ్చుతగ్గులు, ఈ సమస్యలు రైతులు తమ సరుకులను పోగు చేసుకుని అధిక ధరలకు అమ్మడానికి దారి తీస్తున్నాయి. ప్రస్తుతం ప్రభుత్వం [illegible] రైతులు తక్కువ ధరలకు అమ్మవలసి వస్తున్నది. 1928 లో కలకత్తాలో మార్కెటింగ్ విధానంపై జరిగిన సదస్సు ప్రభుత్వపరమైన మార్కెట్ల ఆవశ్యకతను ఎత్తిచూపింది.

ప్రభుత్వపరమైన మార్కెట్ల స్థాపన అనేది ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఏర్పరచాలి. ఉత్పత్తిదారులు (రైతులు) వ్యాపారస్థులు, ప్రభుత్వ ప్రతినిధులు, మరియు పరిశోధకులు ఒకటిగా కూర్చుని ఈ మార్కెట్ల పద్ధతులు నెలకొల్పవలసి వుంటుంది. మార్కెట్ల పద్ధతులు నెలకొల్పడానికి సమగ్ర సమాచారం, అవసరమైన సిబ్బందిని, ఆర్థికపరమైన సహకారాలను ప్రభుత్వమే సమకూర్చి నిర్వహణ బాధ్యతను స్థానికులకు అప్పగించడం మొదలగునవి ఈ పనిని నిర్వహించే విధానాలు కావలసి వస్తాయి.

ఈ మార్కెట్లలో సరుకులు ఎక్కువగా వచ్చే సమయంలో రైతులు అమ్మకానికి వచ్చే సరుకు పరిమాణం కొద్దిగా ఉన్నప్పుడు ధరలు పెరుగుతాయి. ఈ సమస్యలు రైతులు తమ సరుకులను పోగు చేసుకుని అధిక ధరలకు అమ్మడానికి దారి తీస్తున్నాయి. మార్కెట్ సదుపాయం లేనప్పుడు రైతులు తమ సరుకులను తక్కువ ధరకు అమ్మవలసి వస్తుంది. ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వపరమైన మార్కెట్లు ఏర్పరచవలసి వస్తుంది. ఇలాంటి మార్కెట్లు ఏర్పరచడం వలన రైతులు తమ సరుకులను అధిక ధరకు అమ్ముకోగలుగుతారు. మార్కెట్ సదుపాయాలు లేకపోతే— తూకాలలో లోపాలు, ధరలు తక్కువగా ఉండడం మొదలగునవి రైతులకు నష్టాలు కలుగుతాయి. ఇలాంటి సమస్యలు రైతులు తమ సరుకులను పోగు చేసుకుని అధిక ధరకు అమ్మడానికి దారి తీస్తుంది. ఇలాంటి సమస్యలు ప్రభుత్వపరమైన మార్కెట్లలో పరిష్కరించబడుతుంది. ఇలాంటి మార్కెట్ల స్థాపన వలన రైతులు తమ సరుకులను అధిక ధరకు అమ్ముకోగలుగుతారు. ఇలాంటి మార్కెట్ల ఏర్పాటు వలన ధరల స్థిరీకరణ జరుగుతుంది. ఇలాంటి మార్కెట్ల ఏర్పాటు వలన రైతులు తమ సరుకులను అధిక ధరకు అమ్ముకోగలుగుతారు